

గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న బీఆర్ఎస్ జిల్లా నాయకుడు వెంకట్‌రెడ్డి

## కాంగ్రెస్ పార్టీని చిత్తుగా ఓడించాలి

- బీఆర్ఎస్ జిల్లా నాయకుడు వెంకట్‌రెడ్డి

దేవరకొండరూరల్, నవంబర్25: ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని చిత్తుగా ఓడించాలని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు మునికుంట్ల వెంకట్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని కొండభీమనపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బొడ్డు శ్రీరాములుతో పాటు పలువురు బీఆర్ఎస్‌లోకి చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి వెంకట్‌రెడ్డి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ గెలుపునకు సోపానాలు అని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ హ్యాట్రిక్ విజయం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. దేవరకొండ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే రవీంద్రకుమార్ కారు గుర్తుకు ఓటేసి అధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. అభివృద్ధి ఆకర్షితులై ఇతర పార్టీల నుంచి నాయకులు స్వచ్ఛందంగా బీఆర్ఎస్‌లోకి చేరుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కళ్యాణ్, మాజీఎంపీటీసీ సైదులు, గుండాల. వెంకట్‌యాదవ్, మల్లేష్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అదుపు తప్పి పెండ్లి బృందం బస్సు బోల్తా

- ఒకరి మృతి, పది మందికి గాయాలు

మాల్,నవంబర్ 25: అదుపు తప్పి పెండ్లి బృందం బస్సు బోల్తా పడిన సంఘటన శనివారం సాగర్-హైదరాబాద్ రోడ్డులో శనివారం చోటుచేసుకుంది. ఈ ఘటనలో ఒకరు మృతి చెందగా పది మందికి తీవ్ర గాయాలయ్యాయి. ఎస్సై సతీష్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాద్ నుంచి గుంటూర్‌లో శుక్రవారం జరిగిన పెండ్లికి ఓ బస్సు వెళ్లింది. తిరుగు ప్రయాణంలో శనివారం ఉదయం చింతపల్లి షిర్డీ సాయి బాబా ఆలయం సమీపంలోకి రాగానే అదుపు తప్పి బోల్తా పడినట్లు తెలిపారు. బస్సులో 40మంది ఉండగా అందులో భారతమ్మ(50) అనే మహిళ అక్కడిక్కడే మృతి చెందింది. మరో 10మందికి తీవ్ర గాయాలు కాగా చికిత్స కోసం వారిని హుటాహుటిన హైదరాబాద్‌కు తరలించినట్లు ఎస్ఐ చెప్పారు.

# ఇందిరమ్మ రాజ్యం అంటే ఆకలి చావులే

- అభివృద్ధికి పట్టం కట్టండి
- బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్



గుడిపల్లిలో బీఆర్ఎస్‌లో చేరిన వారితో ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్

పెద్దఅడిశర్లపల్లి, నవంబర్ 25: తెలంగాణలో కాంగ్రెసోళ్ల ఇందిరమ్మ రాజ్యం అంటే మళ్లీ ఆకలి చావులే అని ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ ఎద్దేవా చేశారు. శనివారం మండలంలోని బాలాజీనగర్, మునావత్‌తండా, రాంపురం, దుగ్యాల, తిరుమలగిరి, మేడారం, అక్కంపల్లి, అంగడిపేట, పీఏపల్లిలో ప్రచారం నిర్వహించారు. తండాల్లో ప్రజలు ఎమ్మెల్యే ప్రచారానికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస ఆరు గ్యారెంటీలతో ప్రజలకు ఒరిగేదేమీ లేదని అన్నారు. రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని, ప్రజలు ఆలోచించి అభివృద్ధికి పట్టం కట్టాలని కోరారు. కేసీఈఆర్ ప్రవేశపెట్టిన రైతుబంధును ఆపాలని కాంగ్రెస్ పార్టీ చేసిన ప్రయత్నాలను ఈసీ తిప్పికొట్టిందని తెలిపారు. త్వరలో రైతులకు రైతుబంధు అందుతుందని చెప్పారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా బీఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రైతులకు వచ్చేది మూడు గంటల కరెంటే అని, ఆలోచించి ఓటేయాలని కోరారు. మూడో సారి కేసీఆర్ సీఎం కాగానే మ్యానిఫెస్టోలో పొందుపర్చిన అంశాలను అమలుచేస్తారని ఎమ్మెల్యే తెలిపారు. బీఆర్ఎస్ నాయకులు వద్యరమేష్, నేనావత్ కిషన్‌నాయక్, ఎంపీపీ వంగాల ప్రతాప్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు వల్లపురెడ్డి, మాజీ జడ్పీటీసీ తేరా స్పందనారెడ్డి, ముత్యం రావు, ఏడుకొండల్, శ్రీకాంత్, లచ్చిరెడ్డి, రం గారెడ్డి, భాస్కర్‌రెడ్డి, పరమేష్, నర్సింహ పాల్గొన్నారు.

### అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్ఎస్‌లోకి...

గుడిపల్లి : రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ప్రజలు స్వచ్ఛందంగా బీఆర్ఎస్‌లోకి చేరుతున్నట్లు బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. శనివారం గుడిపల్లి మండలానికి చెందిన శంకర్ ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లోకి చేరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వంగాల ప్రతాప్‌రెడ్డి, ముచ్చర్ల ఏడుకొండలు యాదవ్, గుడిపల్లి సర్పంచ్ శీలం శేఖర్‌రెడ్డి, బోయ సుధాకర్‌రెడ్డి, ఎర్ర యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

### సీఎం కేసీఆర్‌తోనే అభివృద్ధి

దేవరకొండ: సీఎం కేసీఆర్‌తోనే అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. శనివారం దేవరకొండ పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో మండలంలోని పెద్దతండాకు చెందిన కాంగ్రెస్ పార్టీ నుంచి 20 కుటుంబాలు, కొండమల్లేపల్లి మండంలోని వర్ధమాని గూడెం చెందిన మరో 30కుటుంబాలు బీఆర్ఎస్‌లోకి చేరాయి. వారికి గులాబీ కండువాలు కప్పి ఎమ్మెల్యే రవీంద్రకుమార్ బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. బీఆర్ఎస్ నాయకులు నర్సింహనాయక్, వేముల రాజు, బొడ్డుపల్లి కృష్ణ తదితరులున్నారు.



పీఏపల్లిలో ప్రచారానికి హాజరైన జనం



పోగాకు వారి గూడెంలో బీఆర్ఎస్ ప్రచారంలో పాల్గొన్న ప్రజలు

# మూడో సారి కేసీఆరే సీఎం కావాలి

- ఎమ్మెల్యే రవీంద్రకుమార్ సతీమణి శ్యామల

దేవరకొండ, నవంబర్ 25: రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే మూడో సారి కేసీఆర్ సీఎం కావాలని ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ సతీమణి శ్యామల అన్నారు. శనివారం పట్టణంలోని 1వ వార్డులో ఆమె ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటేసి దేవరకొండ ఖిల్లాపై మరోసారి గులాబీ జెండా ఎగురవేయాలని ఆమె ఓటర్లను అభ్యర్థించారు. బీఆర్ఎస్ నాయకులు జయప్రకాశ్‌నారాయణ, సత్తార్, చేరిపల్లి విజయలక్ష్మి, వేముల రాజు, బొడ్డుపల్లి కృష్ణ, మహిళలు తదితరులున్నారు.

### ఎమ్మెల్యే రవీంద్రకుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

కొండమల్లేపల్లి: దేవరకొండ నియోజకవర్గం అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్న ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్‌ను భారీ మోజార్టీతో గెలిపించాలని జడ్పీటీసీ సరస్వతమ్మ అన్నారు. శనివారం కొండమల్లేపల్లిలోని 6, 7వార్డులతో పాటు మండంలోని అన్ని గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించారు. బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు దస్రూనాయక్, రైతుబంధు అధ్యక్షుడు లింగారెడ్డి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, జడ్పీటీసీ సలహాదారుడు యుగేందర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ శ్రీనివాస్‌యాదవ్, సర్పంచులు అరుణ శక్రునాయక్, లింగం యాదవ్, బీఆర్ఎస్ పార్టీ పట్టణాధ్యక్షుడు ఎలిమినేటి సాయి, వెంకటయ్య, తొటపల్లి శ్రీను, జనార్ధన్, సత్యనారాయణ, బోడ గిరి, శేఖర్‌యాదవ్, పాండు, శ్రీను, కాశయ్య, పాండునాయక్, దుర్గయ్య, యాదగిరి, దాచేపల్లి నరేందర్, అల్లుల సైదిరెడ్డి, తొటపల్లి కిరణ్, కొడిదాల శ్రీను, పంగ లాలయ్య,వస్కుల వెంకటేష్, యండి గౌస్, బీఆర్ఎస్ పార్టీ మండల, పట్టణ మహిళ అధ్యక్షురాలు కలమ్మ, పద్మ, ధనమ్మ ఉన్నారు.



దేవరకొండలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్ సతీమణి శ్యామల

### బీఆర్ఎస్ మ్యానిఫెస్టోపై అవగాహన

గుడిపల్లి: మండల కేంద్రంలోని భారతపురంలో గుడిపల్లి సర్పంచ్ శీలం శేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం బీఆర్ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి బీఆర్ఎస్ మ్యానిఫెస్టోపై ప్రజలకు అవగాహన కల్పించారు. సుధాకర్‌రెడ్డి, రమేశ్, రవి, విజయేందర్ రెడ్డి, మర్రి కృష్ణయ్య, ఓర్సు భిక్షపతి, నరసింహా, నాగయ్య, చందు, బోరయ్య పాల్గొన్నారు.



గుడిపల్లిలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

### తండాలను పంచాయతీలుగా మార్చిన ఘనత సీఎం కేసీఆర్‌దే

కొండమల్లేపల్లి : తండాలను పంచాయతీలుగా మార్చిన ఘనత సీఎం కేసీఆర్‌దే అని గుడితండా నాయకులు నేనావత్ బాలునాయక్, నేనావత్ శంకర్‌నాయక్‌లు అన్నారు. శనివారం గుడితండాలో గిరిజనులంతా బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే రవీంద్రకుమార్‌కు మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటీసీ నేనావత్ కన్వీర్‌లాల్, తండావాసులు ఉన్నారు.

### రవీంద్రకుమార్ గెలుపుతోనే అభివృద్ధి

డిండి: దేవరకొండ నియోజకవర్గంలో ఎమ్మెల్యే రవీంద్రమార్ గెలిస్తేనే అభివృద్ధి సాధ్యమని బీఆర్ఎస్ నాయకులు అనారు. శనివారం డిండి పట్టణంలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించారు. సర్పంచ్ మేకలసాయమ్మ, నాయకులు శ్రీనివాసులు, గుర్రం రాములు, మేకల కాశన్న, పున్న లింగమయ్య, బాదమోని శ్రీనివాస్ గౌడ్, పీర్‌మహ్మద్, తిరుపతయ్య, కలీం, బల్మూరి లక్ష్మయ్య, కర్ణాకర్, బాలయ్య, కోటయ్య, సురేష్, రామలక్ష్మయ్య పాల్గొన్నారు.



కొండమల్లేపల్లిలో ప్రచారం చేస్తున్న జడ్పీటీసీ సరస్వతమ్మ, బీఆర్ఎస్ నాయకులు



బీఆర్ఎస్‌కు మద్దతు తెలుపుతున్న గుడితండా వాసులు



డిండిలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు